

# నిర్ణయం

## కావిలిపాటి

కొండచరియలు దాటి కాఫీతోట, సిలవరిచెట్ల మధ్య నుంచి పరుగులాటి నడకతో వెళ్ళి పోతూంది రంగి- పులిఅరుపులు వినవచ్చిన వైపు, పెంటయ్య ఉన్న వైపు.



# విజయలక్ష్మి

ఆమె జాకెట్టు చిరిగి ఉంది. మెడలోని పూసల దండ తెగి— ఒక్కో పూసా జారిపోతున్నాయ్. కొప్పు విడి జుట్టు భుజాలమీదికి జారింది.

పీర్వరి చెట్టు చివరన కూర్చున్న పెంటయ్య ఆమె ఆకారాన్ని దూరంనుంచి చూసి నవ్వుకున్నాడు.

'పులంటే భయపడి చెదిరిపోయింది' అనుకుని నెమ్మదిగా చెట్టు దిగ సాగాడు.

రంగి- పెంటయ్యకు, 'జరిగిన విషయం చెప్పాలా-వద్దా?' అని ఆలోచిస్తూంది. పారెష్టుగార్డు బుట్ట క్రాపూ, అతని ఆకలి చూపులూ, బొండాంలా దుక్కలా లావుగా ఉండే అతని ఆకారం, అతని పసువాంఛా, అతను తనపట్ల ప్రదర్శించిన తీరూ గుర్తు తెచ్చుకుంటే, అతన్ని క్షణంలో ముక్కలుముక్కలుగా నరికి పగ తీర్చుకోవాలనిపిస్తూంది. అతని భాగ్య వరాలమ్మ, పిల్లలు కిట్టు, లక్ష్మిలను తలచుకుంటె, 'పారెస్టుగార్డు పరమేశ్వరం పోయాక వారేమవుతారు?' అనే ప్రశ్న ఉక్రోశంతో ఊగిపోయే ఆమె మనసును వెక్కి పట్టి లాగుతూంది.

తానెందుకిలా ఉందో-కేవలం పులివల్ల భయంసుంచే జాకెట్టు చిరిగి, చీరకట్టు పొంకతప్పి, తల రేగిందని నమ్మగలడా? 'నిజం చెప్పేస్తే?' తర్వాత ఏం జరగవి- పారెస్టుగార్డుని, అతని పెళ్ళాం పిల్లల ముందరే చెట్టుని నరికినట్టు నరివేస్తాడు. పెంటయ్య ఉత్తమృగం లాటి మనిషని ఆమెకు తెలుసు.

ఆమెను మరో మగాడు కన్నెత్తి చూపినా, వెకిలి నవ్వు నవ్వినా సహించలేడు పెంటయ్య. పెంటయ్య రంగిని ఎత్తుకొచ్చి పెళ్ళి చేసుకున్నాడు. రంగి పచ్చనిరంగులో అందంగా దుబ్బులా దబ్బ పండులా ఉంటుంది.

"కులంకాని పిల్లను తెచ్చుకున్నావు. కులం ఒగ్గేయ్" అని పెద్దలంటే, "కులం నాకు అక్కరలేద"న్నాడు పెంటయ్య. "దాన్ని గ్గెయ్! కులమింటి పిల్లను తెచ్చి పెళ్ళిచేస్తాం" అన్న తల్లిదండ్రులను, బంధువులనూ వదిలేశాడు పెంటయ్య. తన ఊరువదిలి మరో ఊర్లో చిన్న పాకేసుకుని కాపరం పెట్టాడు. రంగిమీద పెద్ద మమకారం పెంటయ్యకి. కర్రలు కొట్టడానికి వెళతారిద్దరూ. కర్రలు తెచ్చి ఊర్లో అమ్ముకుని, ఆ డబ్బులతో- బియ్యం, కావాల్సిన సరుకులు కొంటారు. అదికాక కూలిదొరికితే ఇద్దరూ కలిసే వెళతారు. రంగిని ఒక్కదాన్ని కూలికి పంపడు పెంటయ్య.

ఓ సారి రంగిని రోడ్డుపోయించే కంట్రాక్టరు కూలికి పిలిచాడు.

సరే-అని కూలికి పంపాడు పెంటయ్య. తనకీ కూలి ఇప్పించమనే వాడే కాని, జ్వరంపడి నీర్సంగా ఉండటంవలన అడగలేదు. కాని, రంగి వెంట తానూ రోడ్డు దగ్గర కెళ్ళి ఓ చింతచెట్టుక్రింద చుట్ట కాలుస్తూ కూర్చున్నాడు.

మేస్త్రీ, రంగిని ఏదో హాస్యం చేశాడని, ఆమె తలకు మట్టితట్ట ఎత్తాడనీ, చూసి సహించలేని పెంటయ్య, మేస్త్రీతో పెద్ద తగువు పడి రంగిని తీసుకు వచ్చేశాడు- "కూలీలేదు నాలీలేదు" అంటూ.

మరోసారి సంతలో చేపల దుకాణం దగ్గర, వంగి చేపలు మంచివి ఏరుతూన్న రంగి పవిటలోకి తొంగిచూశాడని, దుకాణదారునిమీద చెయ్యి చేసుకున్నాడు పెంటయ్య.

"రంగీ! నువ్వెవరితోనయినా పోయావంటే, మీ ఇద్దర్నీ నంపి నేను సత్తాను" అన్నాడు ఓ సారి పెంటయ్య. పెంటయ్య నల్లగా చింత మొద్దులా. ఎరుపుజీరలు తేలిన కనులతో గుబురుజుట్టుతో, బలిష్టంగా భయంకరంగా ఉంటాడు.

పెంటయ్య మీద మోజుతో అతనితో కాపురం చెయ్యటం లేదు రంగి. భయంతోనే. అతనామెను ఎత్తుకువచ్చి పెళ్ళిచేసుకుని కొత్త చీర కట్టబెట్టిన రాత్రి, అతని ఇనప చేతుల్లో నలిగిపోతూ ఏడ్చేసింది రంగి.

"ఎందుకేడుత్తావు? నాను బతికుండగ విన్నెవడూ ఏటీ సెయ్యలేడు. నీ ఒంటిమీద ఈగవాలనివ్వను" అని అభయమిచ్చాడు పెంటయ్య.

'అలాటి పెంటయ్యకు, పారెస్టు గార్డు పరమేశం తన శీలం దోచుకున్నాడని ఎలాచెబుతుంది? అతన్ని చంపి, శీలంచెడిన తనను ఏలుకోడు పెంటయ్య. చెప్పదు! పరుగెత్తటంతో తుప్పల్లో పడిపోయాననీ, ఎదురు పొదలతో పడటంవలన జాకెట్టు చిరిగిందనీ, తలరేగిందనీ చెబుతుంది.'

'గార్డు పెళ్ళాం ఎంతమంచిది!' అనుకున్న రంగి, తాను కట్టినచీర వైపు తొడిగిన జాకెట్టు వైపు చూసుకుంది. అవి రెండూ ఆమె ఇచ్చినవే. సంవత్సరంన్నర ముందునుంచీ వాళ్ళింట్లో నాలుగు బిందెలు నీళ్ళుపోసి గిన్నెలు కడుగుతుంది. పదిహేను రూపాయలిస్తాడు గార్డు. వానలు జరాలు వస్తే, కూలి

దొరకదు. అడవికిపోలేరు. పొయ్యారాజదు. కడుపు మండుతుం అందుకని తానే సలహా చెప్పింది- "నే నెవరింట్లోనన్నా పాచిపనికి కుదురుకుంటాను. జీతం దొరుకుతుంది. అప్పు పుడతాది. ఆలోచించు! కూలిలేని రోజు పస్తు పడుకోవాల" అని.

ముందు- "ఛీ, నీసేత పాచి పనులు సేయిత్తానా?" అని పౌరుషంగా మీసం దువ్వినా, నాలుగు రోజులు ముసురుపట్టి అప్పు దొరక్కపోవటంతో రంగి మాట వప్పుకున్నాడు పెంటయ్య.

అప్పుడే పారెష్టు గార్డు ఇంట్లో పనికి కుదురుకుంది రంగి. చీకటి పడకుండానే నిద్రలేచి గార్డు ఇంటికి వెళ్ళి, గిన్నెలు కడిగి కడవ నెత్తిన పెట్టుకుని గెడ్డకు వెళ్తుంది రంగి.

మంచు విడి ఎండ వచ్చేసరికి పనులు తెముల్చుకుని పెంటయ్య వెంట కర్రలకి పోతుంది- కత్తి నెత్తిన పెట్టుకుని.

రంగి పనిలోకి వచ్చేసరికి లేచి కూర్చుంటాడు పరమేశ్వరం. తన భార్యతో రంగిని పోల్చి చూస్తాడు. పచ్చగా బిరువుగా అందంగా వుండే రంగి శరీరసౌష్టవం చూసి లొట్టలు వేస్తాడు. రెండు కాన్పులకే ముసలిదయిపోయినట్లు— వదలిన శరీరం, ఎండిన చెంపలు, లోతుకు పోయిన కళ్ళతో అటూ ఇటూ తిరిగే వరాలమ్మను అసహ్యించుకుంటాడు. తన దురదృష్టాన్ని తిట్టుకుంటాడు. అతనికి రంగిని ఎలా అన్నా అనుభవించాలనే కోరిక ఏనాటినుంచో ఉంది.

* * *

రోజూలానే పాతగుడ్డ చుట్ట చుట్టి నెత్తిన పెట్టుకుని, దానిమీద కత్తి పెట్టుకుని రంగి, కావిడి బద్దకు అంబలిగిన్నె మూతికి చుట్టిన తాడు తగిలించి, భుజాన్న గొడ్డలి వేసుకుని పెంటయ్య- ఒకరి వెనుక ఒకరు అడివికి వెళ్ళారు. కర్రలు నరికి మోపులు కట్టేసరికి పొద్దు నెత్తిమీద కొచ్చింది. చుట్టూ మబ్బులు కమ్ముకు వస్తున్నాయి. ఇవ్వాళ తామిద్దరే. ఎవరూ చుట్టుపక్కల వున్న అలికిడి వినిపించ లేదు అంత ధైర్యవంతుడయిన పెంటయ్యకు- బెదురుగా భయంగా గుండెల్లో గుబులుగా వుంది.

"వర్షవు వస్తాది కావాల. ఎలిపోదాం అంబలి తాగేసి" అని

అంబలిగిన్నె మూతికి చుట్టినగుడ్డ విప్పాడు పెంటయ్య.

ఆ గిన్నెదగ్గర ఎదురెదురుగా కూర్చుని అంబలి జుర్రుతున్నారు.

అంతే! పులి గాండ్రింపుకు ఉలిక్కిపడ్డారిద్దరూ. మరొక అరుపు!

లేచిపోయి, మూతి చెయ్యి తుడుచుకోకుండానే రంగిని వదిలేసి పిలవరి చెట్టుకి ఎగబ్రాకాడు పెంటయ్య. ప్రాణాపాయమొచ్చినప్పుడు ఎవరి ప్రాణం వారే కాపాడుకోవటానికి తాపత్రయ పడతారుకాని, మిగతావారి గురించి ఆలోచించరు. ఇద్దరూ మాట్లాడ లేదు. తమ మాట విని పులి అటు వస్తుందనే భయం కావచ్చు!

ఐదు పది నిమిషాలకోసారి పులి గాండ్రింపు. వంటికి చెమట పట్టింది పెంటయ్యకు. పిల్వారి చెట్టు కొమ్మను గట్టిగా కావలించు కున్నాడు.

నెమ్మదిగా శబ్దం కాకుండా కొంతదూరం నడిచి రోడ్డెక్కి పరుగులంకించుకుంది రంగి. ఎంత దూరం పరుగెత్తిందో ఆమెకు తెలియదు. చిటచిట చినుకులు పడుతున్నాయ్. పులి అరుపు విని పించలేదు.

కాఫీనర్సరీలు కనిపించాయి. తల తిప్పి చూసిన రంగికి పందిరి క్రింద నిల్చున్న పరమేశ్వరం కనుపించాడు. అప్రయత్నంగానే చేతులు జోడించింది.

వెకిలిగా పళ్ళికిలించి వ[illegible]డు పరమేశ్వరం.

అతన్ని చూడగానే తనకేదో రక్షణ లభించినట్లు ఫీలయ్యింది రంగి. అతని దగ్గరగా నడిచి, "పులి బాబూ, పులి! ఇటుకేసి వచ్చిందా?" అడిగింది అమాయ కంగా.

పెళ్ళున నవ్వాడు పరమేశ్వరం. నవ్వి, "కొండా! రాములా!" అని తనతోనే వచ్చి, నిమ్మకాయలూ నారింజకాయలూ ఏరి మూటగట్టిన వాళ్ళని పిల్చి, "మీరు అలా నడిచి పొండి. నేను బస్‌లో వస్తాను" అని చెప్పేశాడు.

వాళ్ళు అడవిమధ్యనుంచి అడ్డ తోవమ్మట నడిచిపోయారు. దళసరిగా దొప్పలా కుట్టుకున్న అడ్డాకుల గొడుగులు నెత్తిమీద పెట్టుకుని.

"రా రంగీ! తడిసిపోతాం, అలా వెళ్దాం పద" అన్నాడు పరమేశ్వరం.

'ఎక్కడికి?' అని అడగలేదు రంగి. అతని వెనుక నడిచింది. ఇంకా ఆమె చెవుల్లో పులి అరుపు గింగురుమంటూంది.

కాఫీ వాళ్ళకోసం కట్టిన క్వార్టర్సువైపు నడిచాడు పరమేశ్వరం. అనుసరించింది రంగి. అక్కడ ఆ ఇంటిలో ఎవరూ కాపురంలేరు. తలుపులు తెరిచే వున్నాయి. నర్సరీలో పనిచేసే వాళ్ళు అందులో మధ్యాహ్నం పూట అన్నం గిన్నెలు విప్పుకు తింటారు-నర్సరీలు పెంచేరోజుల్లో.

గదిలో దూరి పంచవ నిల్చున్న రంగిని, "తడిసిపోతావ్! రా— ఫరవాలేదు రంగీ! వాన తగ్గాక పెంటయ్య దగ్గరకు నిన్ను దిగబెడతానులే" అన్నాడు పరమేశ్వరం. అతని మాట నమ్మింది రంగి. పవిట చెంగుతో ముఖం మీద తడి వత్తుకుంటూ గదిలోకి నడిచింది.

తాను గోడకు చేరబడి గొంతుక కూర్చుని, "కూర్చో!" అన్నాడు పరమేశ్వరం రంగిని.

అతనికి కొంచెం దూరంలో చతికిలబడి కూర్చుంటూ, "ఏటయ్యాడో ఏటో! సెట్టు దిగాడో లేదో!" స్వగతంలా అనుకుంది రంగి.

"పెంటయ్యకు పులంటే భయమా? సెట్టు ఎక్కడా? ఎక్కడ?" అడిగాడు పరమేశ్వరం. చెప్పింది రంగి.

"కాస్సేపాగి వర్షం తగ్గాక వెళ్దాం" అన్నాడు పరమేశ్వరం.

ఇద్దరిమధ్యా రెండు మూడు నిమిషాలు నిశ్శబ్దంగా దొర్లిపోయాయి. 'రంగి సంతోషంగా లొంగిపోతుందా? లేక బలవంతం చెయ్యాలా? అదను దొరికింది, వదులుకోకూడదు. ఆలశ్యం చెయ్యకూడదు' అనుకున్నాడు పరమేశ్వరం.

మెల్లగా లేచి ఆమె ముందుకి అడుగులేస్తూ, "నీమీద నాకు మనసుంది. కాదనకు" అన్నాడు.

'పులినుంచి తప్పించుకొని వీడి పాలబడ్డానా?' అనుకున్న రంగి గడప దాటబోయింది.

ఆమె చెయ్యిపట్టి గుంజి లాగి తలుపుమూసి గడియపెట్టాడు పరమేశం.

ఆ గదిలో చీకటి! ఆ చీకటిలో పెనుగులాట! ఆమెది అరణ్య రోదన!

జాకెట్ చిరిగింది. తల రేగింది. చీర కుచ్చెళ్ళు ఊడిపోయాయి. పెంటయ్య సొత్తును కుక్క ఎంగిలి చేసింది.

"నా మొగుడికి సెప్పి విన్ను నరికించేత్తాను సచ్చినోడా!" అంది కసిగా రంగి.

అంతే! ఆమె - 'పులి తినేస్తే తినేసి' అని పెంటయ్య వున్న వైపు నడవసాగింది.

* * *

చెట్టు దిగిన పెంటయ్య, "ఏటి! నువ్వేటి ఇలాగున్నావు?" అడిగాడు ఆప్యాయంగా ఆమె భుజం మీద చెయ్యివేస్తూ.

"చెబుదామా- వద్దా?" అని చివరిగా క్షణం ఆలోచించిన రంగి, చెప్పకూడదనే నిర్ణయానికివచ్చింది.

"ఎల్లా ఎల్లా ఎదురు తుప్పల్లో పడిపోయాను" అంది రంగి.

"ఇయ్యాల మనకి గండం గడిపిందిలే! పద- పోదాం. గర్ర పెల్లాన్ని బియ్యమడిగి ఒండుకొందాం" అన్నాడు పెంటయ్య కర్ర మోపులు తుప్పల్లో దాచేస్తూ.

ఇద్దరూ ఊరిముఖంపట్టి నడిచారు.

* * *

తన మొగుడి కి రహస్యం ఎప్పటికీ తెలియకూడదని మొదమ్మకు మొక్కుకుంది రంగి - కోడిపిల్లను కోస్తానని. ఆమెకు బెదురు - పారెస్టు గార్డు పరమేశ్వరం తాగినప్పుడన్నీ వాగేస్తాడు. రోడ్డుమీద విల్చుని మరీ అరుస్తాడు. అతను ఎక్కువగా తాగకూడదని మొక్కుకొంటుంది.

కాని అతను తాగి, తాను ఆ రోజు రంగిని ఏం చేసినదీ వాగేశాడు. అతని మాటలు వినేశాడు పెంటయ్య.

"అడు అనే మాటలు నిజవా? సెప్పు! లేకపోతే నరికేత్తాను" అన్నాడు విసురుగా గుడిసెలోకి వచ్చి, కొప్పులో బంతిపూవు ముడిచి తన అందాన్ని అద్దంలో చూసుకొంటున్న రంగిని.

పరమేశ్వరం అరుపులు-తిట్లు వినిపిస్తున్నాయి కాని, శ్రద్ధగా వినలేదు రంగి. పెంటయ్య ప్రశ్నలకి అదిరిపడింది. 'ఏమిటి?' అన్నట్టు తెల్లబోయి అతని ముఖంలోకి చూసింది.

"సెప్పు! ఆయాల పులి భయంతో నేను సెట్టెక్కినప్పుడు, కాపీ తోటల ఎనక నర్సరీల దగ్గిర

అపాడు కొంపలో ఆడు విన్నేటి సేశాడు? సెప్పు నంజు!" గర్జించాడు పెంటయ్య.

పులి ఎదరబడ్డ మేకలా అయి పోయింది రంగి. 'ఇవ్వాళ అతవి చేతుల్లో తన చావు ఖాయ' మను కుంది. 'అంతేకాదు, వెన్నలాటి మనసున్న వరాలమ్మ బొట్టు చెరిపే స్తాడు. పిల్లల్ని దిక్కుమాలిన వాళ్ళవి చేస్తాడు. జైలుకి పోతాడు' అవికూడా అనుకొంది.

"సెప్పే!" పెణకన దోపిన కోడి కత్తి తీశాడు పెంటయ్య.

"విజవే! ఆడు నన్ను పాడు చేశాడు" అనేపి కనులు గట్టిగా రెండు చేతుల్లో మూసుకుంది. 'అతని చేతిలో కత్తి తన గుండెల్లో దిగబడిపోతుంది. తను చచ్చిపో తూంది!' వణికిపోతూంది రంగి.

రంగివి చూపిన పెంటయ్య కరకు గుండెల్లో కాస్తంత జాలి, పరివర్తన! 'ఆడది మొగాడు బల వంతంసెత్తే ఎంతవరకూ ఎదిరించ గలదు? రంగిది తప్పా? రంగివి చంపితే .... వదిలేస్తే...' మొద్దు బారిన అతవి మస్తిష్కంలో న్యాయ విర్ణయం జరుగుతోంది.

రంగి అలానే వణుకుతూంది. కనులు అలానే మూసుకుంది. కన్నీ టితో ఆమె చేతులు తడుస్తున్నాయి.

"నేను సత్తాను. విన్ను అణ్ణి సూత్తా ఉండలేను." అరిచినట్లు అన్నాడు పెంటయ్య. అంతే! "అమ్మా!" ఒకే కేక.

అదిరిపడి కంగారుగా కనులు తెరిచింది రంగి.

పెంటయ్య గుండెల్లో దిగ బడింది కోడికత్తి.

గిలగిల తన్నుకొంటున్నాడు పెంటయ్య.

లబోదిబోమవి తలబాదుకుంటూ పెద్దగా రోదించింది రంగి.

జనం గుమిగూడారు.

పెంటయ్య సమాధిలో ఉన్న యోగిలా విశ్చలంగా పడున్నాడు.

"ఏటో! ఆదే గుండెల్లో కత్తితో పొడుసుకున్నాడు" అవి చెప్పింది అందరికీ రంగి. 'అతను సరిఅయిన విర్ణయమే తీసుకున్నాడు!' అవి సంతోషించిన వారిలో మొదటిది రంగి, రెండు వరాలమ్మ, మూడు పరమేశ్వరం. •